ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 10-12-2025 సంపుటి : 1 సంచిక :174 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## అది తీవ్రమైన అంశమే కానీ.. అత్యవసర

# విచారణ చేయబోం..!!

**సర్వీసుల్లో తీవ్ర అంతరాయాన్ని ఇప్పటికే పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం..**

**ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సకాలంలో చర్యలు ప్రారంభించిందని మా దృష్టికి వచ్చింది**

**గత కొన్ని రోజులుగా ఇండిగో తన సర్వీసులు రద్దు చేస్తోంది..: ఇండిగో సంక్షోభంపై సుప్రీం**

'ఇండిగో సంక్షోభం'పై దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. సర్వీసుల్లో తీవ్ర అంతరాయాన్ని ఇప్పటికే పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. దాని పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించిందని ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. "ఇది తీవ్రమైన అంశమే. భారీ సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సకాలంలో చర్యలు ప్రారంభించిందని మా దృష్టికి వచ్చింది" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా ఇండిగో తన సర్వీసులు రద్దు చేస్తోందని, దాంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంతరాయాల గురించి ప్రయాణికులకు సమాచారం ఇవ్వలేదన్నారు. కాగా, డిసెంబర్ 2న మొదలైన ఇండిగో సంక్షోభం ఇప్పటికీ కొనసాగుతోంది. దాంతో ఇటు ప్రయాణికులు, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ సంస్థ తీవ్ర స్పందనను ఎదుర్కొంటోంది. విమానయాన ..2లో..



## 'బంకిం దా కాదు..

# బంకిం బాబు'


**ప్రధాని ప్రసంగానికి అడ్డుపడిన తృణమూల్ ఎంపీ**

వందేమాతరంపై చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకొంది. వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రధాని బంకిం దా (దాదా) అని పలుమార్లు సంబోధించారు. అదే సమయంలో తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ ప్రధాని 'దా' అని సంబోధించడంపై అభ్యంతరం చెప్పారు. సోదరుడు అనే సంబోధించేందుకు బెంగాలీ భాషలో 'దా' అని వాడతారని.. సాంస్కృతిక దిగ్గజానికి అటువంటి పదం వాడటం సరికాదని పేర్కొన్నారు. 'బంకిం బాబు' అని ప్రధాని సంబోధించాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని వెంటనే స్పందించారు. ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు. తన పొరబాటును సరిచేసినందుకు సౌగత్‌రాయ్‌కు ధన్యవాదాలు చెబుతూ.. "నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా అభ్యంతరాలున్నాయా..?" అని సరదాగా ప్రశ్నించారు. సోమవారం నాటి చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొనలేదు. దీంతో ఎంపీ గౌరవ్ గొగొయ్ ప్రతిపక్షాల తరపున చర్చను ప్రారంభించారు. అయితే రాహుల్ గైర్హాజరు కావడాన్ని భాజపా నేత సీఆర్ కేశవన్ తప్పుపట్టారు.



## మహిళలకు ఏపీ సర్కార్...

# గుడ్ న్యూస్..!!



**48గంటల్లోనే అకౌంట్‌లో రూ.8లక్షలు..పనితీరు ఆధారంగా గ్రేడ్ల వారీగా లోన్లు...**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు కీలక నిర్ణయం**

**స్త్రీ నిధి పథకం కింద మరో రెండు నూతన పథకాలను ప్రవేశపెట్టాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోంది**

**మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించి, గౌరవంగా తలెత్తుకు నిలిచేలా చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం**

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి తక్కువ వడ్డీకి రుణాలు, సబ్సిడీ కార్యక్రమాలను అందించనుంది. స్త్రీ నిధి పథకం కింద మరో రెండు నూతన పథకాలను ప్రవేశపెట్టాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాలలోని ఒక్కో మహిళకు లక్ష రూపాయల నుంచి గరిష్ఠంగా 8లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. **48గంటల్లోనే అకౌంట్‌లో డబ్బులు...** పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడానికి ప్రభుత్వం ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కళ్యాణ లక్ష్మీ అనే రెండు పథకాలను అందించడానికి సిద్ధమైంది. ఈ పథకాల ద్వారా డ్వాక్రా గ్రూపు సభ్యుల పిల్లల ఉన్నత విద్య, ..2వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు కీలక నిర్ణయం తీసుకుంది. స్త్రీ నిధి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు తక్కువ వడ్డీకి రూ.1 లక్ష నుంచి రూ.8 లక్షల వరకు రుణాలు అందిస్తోంది. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కళ్యాణ లక్ష్మీ పథకాలతో పిల్లల విద్య, వివాహాలకు ఆర్థిక చేయూత లభిస్తుంది. 48 గంటల్లోనే ఖాతాల్లో జమ, రుణగ్రహీత మరణిస్తే రద్దు సౌకర్యం వంటివి మహిళలకు పూర్తి ఆర్థిక భరోసా కల్పిస్తాయి.

## పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో..

# గ్లోబల్ సమ్మిట్‌కి సర్వం సిద్ధం!

**ఊపిరి ఉన్నంతవరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగుండదు...ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధం**

నిన్నటి వరకు ఒక లెక్క, సమ్మిట్ తర్వాత మరో లెక్క

ఫ్యూచర్ సిటీ తెలంగాణ ప్రగతికి వేగుచుక్క...

**గత పాలకులు కలలోనూ ఊహించని విజన్‌కు ప్రాణం పోశాం**

**దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మారుస్తాం**

- తన విజన్‌ను ప్రపంచానికి తెలియజెప్పే లక్ష్యంతో ముందుకు సాగుతోంది
- 2047 నాటికి దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల్లోకి అడుగుపెట్టనుంది
- ఒక్క అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు వస్తున్నారు
- గ్లోబల్ సమ్మిట్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధం చేస్తున్నారు
- సమ్మిట్ కోసం 50 ఆర్టీసీ బస్సులను వినియోగిస్తున్నారు
- సమ్మిట్ ద్వారా 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..2వ పేజీలో




మా పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో అంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. గ్లోబల్ సమ్మిట్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సమ్మిట్ ద్వారా 2047నాటికి 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించే లక్ష్యంగా ముందుకెళ్తోంది రేవంత్ ప్రభుత్వం. సమ్మిట్ ద్వారా 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఊపిరి ఉన్నంతవరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగుండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధమన్నారు. నిన్నటి వరకు ఒక లెక్క,

## వైకాపా పాలన దెబ్బతో..

# ఏపీ బ్రాండ్ దెబ్బతింది

**గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయింది..ఆదాయం తగ్గిపోయింది**

**ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ..**

**ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

**గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడింది..**

**కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించింది**

పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు

ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం

వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం...

ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి

ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం..

సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం..

ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు

వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది

ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం...

ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం

ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు

మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు

వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం...

వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే

రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు

విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం

**పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం: సీఎం చంద్రబాబు**

2లో

# అలర్ట్.. ఏపీలో పెరుగుతున్న స్క్రబ్ టైఫస్ టైఫస్ కేసులు..

**ఈ కీటకంతో జాగ్రత్తగా ఉండాల్సిందే..**

**మొదట విజయనగరంపై విరుచుకుపడ్డ స్క్రబ్ టైఫస్ ఇప్పుడు ఏపీ మొత్తాన్ని గడగడలాడిస్తోంది...! కేసుల మీద కేసులు పెరుగుతుండటమే కాదు... మరణాలూ ఆందోళన కలిగిస్తున్నాయి. మరీ స్రబ్ టైఫస్ కట్టడికి అధికారులు ఏం చేస్తున్నారు...? అటు అధికారులకు ఇటు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సూచనలేంటి...? అసలు ఏపీకి స్క్రబ్ టైఫస్ టెన్షన్ ఇంకెన్నాళ్లు...?**

మూడేళ్ల కిందట ఢిల్లీ, తమిళనాడును షేక్ చేసిన స్క్రబ్ టైఫస్ ఇప్పుడు ఏపీని వణికిస్తోంది. ఇప్పటికే.. చిత్తూరు, కాకినాడ, విశాఖ, విజయనగరం జిల్లాల్లో కేసులు బయటపడ్డాయి. విశాఖలో రెండు నెలల్లో 43 పాజిటివ్ కేసులు రికార్డ్ అయ్యాయి. దీనికి సంబంధించి విశాఖ కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో ప్రైమరీ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో... కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలో కొత్త కేసులు నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాదు... మరణాలు సంభవిస్తుండటం తెగ టెన్షన్ పెడుతోంది. మొన్ననే పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్‌తో ఇంటర్ విద్యార్థిని జ్యోతి మరణించగా.. లేటెస్ట్‌గా మరొకరు మృతిచెందారు. గుంటూరు GGHలో స్క్రబ్ టైఫస్ చికిత్స పొందుతూ ధనమ్మ అనే వృద్ధురాలు మరణించింది. తీవ్ర జ్వరం, విరేచనాలతో గత నెల 18న ఆస్పత్రిలో చేరిన ధనమ్మకు అప్పట్నుంచి చికిత్స అందిస్తూనే ఉన్నారు. ఆమె ప్రాణాలు నిలబెట్టేందుకు డాక్టర్లు ఎంతో ప్రయత్నించారు.



చివరకు ఆ ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. విజయనగరంలోనూ మూడు రోజుల క్రితం మరో మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఇక లేటెస్ట్‌గా కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలంలో రెండు స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. అనారోగ్యంతో ఇందిరా కాలనీకి చెందిన అమరేశ్వరి ఆస్పత్రిలో చేరింది. ఇటు పామర్రులోని కోరముక్కువారిపాలెంకు చెందిన మానస అనే మరో మహిళ కూడా జ్వరంతో బాధ పడుతోంది. గుడ్లవల్లేరులో రక్త పరీక్షలు చేయగా స్క్రబ్ టైఫస్ అని నిర్ధారించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అలాగే ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌లో పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ అని తేలింది. దీంతో జిల్లాలో మొత్తం బాధితుల సంఖ్య నాలుగు అయ్యింది. ఫలితంగా డాక్టర్లు అప్రమత్తం అయ్యారు. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

**స్క్రబ్ టైఫస్ లక్షణాలు ఎలా ఉంటాయంటే..** ఇప్పటికే దోమలు తెగ కుట్టేస్తున్నాయ్. సందట్లో సడేమియాల్లా ఇలాంటి స్క్రబ్ వైరస్‌లు వచ్చేస్తున్నాయ్. సో... మరో రెండు మూడు నెలలు జాగ్రత్తగా ఉండాల్సిందే. నల్లిని పోలిన కీటకం కుట్టడంతో స్కబ్ టైఫస్ వ్యాధి సోకుతందని డాక్టర్లు పేర్కొంటున్నారు. కుట్టిన చోట దద్దుర్లు, నల్లటి మచ్చలు ఏర్పడం, జ్వరం, వాంతులు,తల, ఒంటి నొప్పులు, పొడి దగ్గు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిది.. మరీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల ప్రజలు ఈ కీటకాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కీటకం చిన్నదే కావచ్చు.. కానీ దాని ప్రభావం ఒక్కోసారి ప్రాణాలమీదికి తెస్తుంది. అలాగని జ్వరం రాగానే అదేనేమో అని భయపడాల్సిన పన్లేదు. అదే సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగానూ ఉండొద్దు. ఎందుకంటే ఇది ఫీవర్ సీజన్. బీఅలర్ట్.

# మహిళలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** వారి వివాహాల కోసం ఆర్థికంగా చేయూత లభించనుంది. ఈ రుణాల పంపిణీ వేగంగా జరగనుంది. స్త్రీనిధి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధి కోసం ఎనిమిది లక్షల రూపాయల వరకు, కుటుంబ ఖర్చుల కోసం ఒక లక్ష రూపాయల వరకు రుణాలను పొందవచ్చు. ఈ రుణాలు నేరుగా 48 గంటల్లోనే మహిళల బ్యాంకు ఖాతాలలో జమ అవుతాయి. అంతేకాకుండా రుణగ్రహీత మరణిస్తే, ఆ కుటుంబంపై భారం పడకుండా స్త్రీనిధి సురక్ష యోజన కింద రుణాన్ని రద్దు చేసే వెసులుబాటు కూడా ఉంది.

**పనితీరు ఆధారంగా గ్రేడ్ల వారీగా లోన్లు...** స్వయం సహాయక సంఘాల పనితీరు, ఆర్థిక బలోపేతమైన విధానాన్ని బట్టి వాటిని A, B, C, D గ్రేడ్లుగా వర్గీకరించి రుణాలను అందిస్తున్నారు. ఉదాహరణకు.. ఏ గ్రేడ్ సంఘానికి కోటి రూపాయల వరకు, బి గ్రేడ్ సంఘానికి 90 లక్షల రూపాయలు, సి గ్రేడ్ సంఘానికి 80 లక్షల రూపాయలు, డి గ్రేడ్ సంఘానికి 70 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తారు.

**మహిళల ఆర్థిక స్వావలంబన కోసం..** పిల్లల ఉన్నత విద్య, వివాహాలు వంటి పెద్ద ఖర్చులకు అధిక వడ్డీకి అప్పులు చేయకుండా ఉండటానికి ఈ సౌకర్యం మహిళలకు ఎంతగానో తోడ్పడుతుంది. మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించి, గౌరవంగా తలెత్తుకు నిలిచేలా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుంబాల ఉన్నతికి దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

### అది తీవ్రమైన అంశమే కానీ.. అత్యవసర

# విచారణ చేయబోం..!!

**(మొదటిపేజి తరువాయి)** సిబ్బంది పని గంటలపై పరిమితులు (ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్స్-ఎఫ్‌డీటీఎల్) విధిస్తూ 2024 జనవరిలో జారీ చేసిన నిబంధనలను ఈ



నవంబరు 1 నుంచి అన్ని విమానయాన సంస్థలు సరిగా అమలుచేసినప్పటికీ ఒక్క ఇండిగోతోనే సమస్య వచ్చిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడమే దీనికి కారణమన్నారు. ప్రయాణికులను ఇబ్బందిపెట్టిన ఇండిగో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు.

# జస్ట్ 10 వేలకే రూ.50 లక్షల బంగారం..

**చిలకలపూడికి క్యూ కడుతున్న మహిళలు..**

పసిడి ధరలు రోజురోజుకు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్ దగ్గర పడడంతో బంగారం కొనే ఆలోచనలో ఉన్న మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం గ్రాము 24 క్యారెట్ బంగారం ధర 1.30 లక్షలు దాటిపోయింది. బంగారం ధరలు ఇంకొంచెం ఎగబాకే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో అసలు బంగారం కొనడం కష్టమైపోవడంతో.. చాలామంది ప్రజలు ఇమిటేషన్ గోల్డ్ వైపు మొగ్గు చూపుతున్నారు.. మచిలీపట్నంలోని చిలకలపూడి ఇమిటేషన్ ఆభరణాల తయారీలో పేరు తెచ్చుకున్న ప్రాంతం.. బంగారం ధరల పెరుగుదలతో ఈ ప్రాంతం మళ్ళీ దేశవ్యాప్తంగా దృష్టి ఆకర్షిస్తుంది.. ఇక్కడ తయారయ్యే రోల్డ్ గోల్డ్, గోల్డ్ ప్లేటెడ్ హారాలు, గాజులు, వంకీలు, ఉంగరాలు, బ్రైడల్ సెట్ ఏమి చూసినా అసలు బంగారమే.. అనేంతగా.. అంత క్వాలిటీతోపాటు.. నైపుణ్యంతో తయారవుతాయి. తక్కువ బరువు ఆకట్టుకునే డిజైన్లు చవక ధరలు ఇవన్నీ వినియోగదారులను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి.. రెండు తెలుగు రాష్ట్రాలు సహా కర్ణాటక, తమిళనాడు, లాంటి పురుగు రాష్ట్రాలే కాదు సౌదీ అరేబియా, శ్రీలంక, చైనా థాయిలాండ్ నుంచి కూడా వ్యాపారులు ఇక్కడ ఉత్పత్తులు లను భారీ ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. 100 రూపాయలు నుంచి 10,000 వరకు లభించే ఈ ఆభరణాలు సాధారణ కుటుంబాలకు నిజమైన వరంలా మారాయి.. ఒక్కో ఆభరణం వెనుక అనేకమంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. ఓకే బ్రైడల్ సెట్ తయారీకి 20 నుంచి 25 మంది కలిసి పని చేయాల్సి వస్తుంది. చివర్లో వేసే బంగారు పూత ప్రత్యేక పాలిష్ ఇవి ఆభరణానికి సంవత్సరాల పాటు మెరుపును నిలబెడతాయి.. 1990లో చిన్న స్థాయిలో మొదలైన ఈ వ్యాపారం ఇప్పుడు పెద్ద ఎంఎస్ఎంఈ రంగంగా వికసించి వేల కుటుంబాలకు ఆధారంగా నిలిచింది. 250 కు పైగా తయారీ యూనిట్లు.. దాదాపు 20060 రిటైల్ షాపులతో చిలకలపూడి మచిలీపట్నం మార్కెట్ ఇప్పుడు రద్దీగా ఉంటుంది.. ఇక్కడ కొనుగోలు చేసే విక్రయదారులు పలువురు మాట్లాడుతూ.. తమ కుటుంబంలో మచిలీపట్నం ఆభరణాలు కొనడం ఒక సాంప్రదాయమని చెప్తున్నారు.. నాణ్యత మెరుపు ఆకర్షణ ఇలా.. ఏ విషయంలోనూ అసలు బంగారంతో పోల్చినట్లు ఉంటుందని తెలియజేశారు. మరోవైపు హైదరాబాదుకు చెందిన మరో మహిళ తాను కొన్న బ్రైడల్ చెట్టుకు కేవలం 10,000 మాత్రమే ఖర్చయిందని అదే అసలు బంగారంలో కొనుగోలు చేస్తే లక్షల్లో ఖర్చు అవుతుందని చెబుతున్నారు. ఇమిటేషన్ జ్యువెలరీని సాధారణ కుటుంబాలకు దేవుని కానుకగా అభివర్ణిస్తున్నారు.. బంగారం వెండి ధరల పెరుగుదలతో.. దేశం నలుమూలల నుంచి కస్టమర్లు చిలకలపూడికి వస్తున్నారని ఇమిటేషన్ జ్యువలరీ పార్క్ అసోసియేషన్ కార్యదర్శి జితేంద్రకుమార్ చెబుతున్నారు.. తక్కువ ధరలోనే బంగారంలా కనిపించడం ఈ పరిశ్రమ ప్రధాన బలంగా చెప్పుకొచ్చారు.

## పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో..

# గ్లోబల్ సమ్మిట్‌కి సర్వం సిద్ధం!

**(మొదటిపేజి తరువాయి)** సమ్మిట్ తర్వాత మరో లెక్క అన్నారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని పేర్కొన్నారు. గత పాలకులు కలలోనూ ఊహించని విజన్‌కు ప్రాణం పోశామని.. దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మారుస్తామన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'తెలంగాణ రైజింగ్ సమ్మిట్' 2025 ద్వారా తన విజన్‌ను ప్రపంచానికి తెలియజెప్పే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2047 నాటికి దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల్లోకి అడుగుపెట్టనుంది. ఈ సమ్మిట్ ద్వారా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎలా చేరుకోనుందో అన్న రోడ్‌మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఫ్యూచర్ సిటీ వేదికగా డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న మెగా ఈవెంట్ నిర్వహణకు 100 ఎకరాల్లో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్- 2025కు 6 ఖండాల్లోని 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు వస్తున్నారు. సదస్సుకు హాజరవుతున్న వారిలో నోబెల్ గ్రహీతలు, ఆర్థికవేత్తలు, దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు ఉన్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను, కేంద్రమంత్రులను రాష్ట్ర బృందాలు ఆహ్వానించాయి. అలాగే.. తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలను కూడా తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానించింది. గ్లోబల్ సమ్మిట్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 8వ తేదీ మధ్యాహ్నం తెలంగాణ రైజింగ్ 2047




గ్లోబల్ సమ్మిట్‌ను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2:30కి గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య ప్రముఖులతో వివిధ అంశాలపై చర్చాగోష్టి నిర్వహిస్తారు. డిసెంబర్ 9వ తేదీన సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ విజన్ డాక్యుమెంట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఈ క్రమంలోనే నీతి ఆయోగ్, ISB సూచనలతో విజన్ డాక్యుమెంట్ తుది మెరుగులు దిద్దారు. రెండు రోజుల సమ్మిట్‌లో 27 ప్రత్యేక సెషన్లలో టెక్నాలజీ, హెల్త్‌కేర్, ఎనర్జీ, ఆర్థిక అభివృద్ధి వంటి 15 ప్రధాన రంగాల్లో చర్చలు నిర్వహిస్తారు. సమ్మిట్ కోసం 50 ఆర్టీసీ బస్సులను వినియోగిస్తున్నారు. పార్కింగ్ ప్లేస్ నుంచి సమ్మిట్‌కి 12 ఎలక్ట్రిక్ బస్సుల్లో డెలిగేట్స్‌ను తరలిస్తారు. 6 వేల మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వెయ్యి సీసీ కెమెరాలు, డ్రోన్లతో సమ్మిట్ చుట్టూ నిఘా ఏర్పాటు చేశారు. మరోవైపు ఇండిగో సంక్షోభంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అవసరమైతే సమ్మిట్‌కు వచ్చే అతిథుల కోసం ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేస్తోంది. సమ్మిట్ ద్వారా 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 1. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ, భారత జీడీపీలో 10% వాటా, 2. 2047 నాటికి తెలంగాణను నెట్ జీరో రాష్ట్రంగా తీర్చిదిద్దడం, 3. కోటి మంది తెలంగాణ మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం. మానవ వనరుల అభివృద్ధి, ఉత్పాదకత, ఆవిష్కరణ, పెట్టుబడులు, పొదుపులను మూడు స్తంభాలుగా చేసుకుని ఈ లక్ష్యాలను సాధించే దిశగా రాష్ట్రప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. 6 వేల మంది పోలీసులతో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశామని.. డెలిగేట్స్‌కు పైలట్ వాహనాలను సిద్ధం చేశామని వివరించారు. సమ్మిట్ జరిగి రోజుల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని తెలిపారు. ఇక గ్లోబల్ సమ్మిట్‌కు 50 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. విజిటర్స్ కోసం 10 ప్రాంతాల నుంచి బస్సులు నడిపించబోతున్నామని వెల్లడించారు.

# చలికాలం ఈ ఫుడ్స్ తినకపోవడమే బెటర్!

**తింటే ఇబ్బందులు తప్పవు**

**చలికాలం వచ్చిందంటే చాలు, వేడివేడి ఆహార పదార్థాలను, స్పైసీ ఫుడ్‌ని ఆస్వాదించాలనిపిస్తుంది. అయితే, చల్లని వాతావరణంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు కొంత నెమ్మదిస్తుంది. అందుకే, ఈ సీజన్‌లో కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వల్ల జీర్ణ సమస్యలు, ఎసిడిటీ, గ్యాస్ ..**



చలికాలం వచ్చిందంటే చాలు, వేడివేడి ఆహార పదార్థాలను, స్పైసీ ఫుడ్‌ని ఆస్వాదించాలనిపిస్తుంది. అయితే, చల్లని వాతావరణంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు కొంత నెమ్మదిస్తుంది. అందుకే, ఈ సీజన్‌లో కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వల్ల జీర్ణ సమస్యలు, ఎసిడిటీ, గ్యాస్ మరియు చర్మ సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. చలికాలంలో రుచిని పక్కన పెట్టి, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. చలికాలంలో జీర్ణక్రియను దెబ్బతీసే ఆహారాలేంటో తెలుసుకుందాం..

**చక్కెర అధికంగా ఉండే పదార్థాలు...** చలికాలంలో కేకులు, స్వీట్లు, చాక్లెట్లు ఎక్కువగా తింటారు. కానీ, ఇవి జీర్ణక్రియను మరింత నెమ్మదింపజేస్తాయి. అధిక చక్కెర రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. ముఖ్యంగా శీతాకాలంలో చర్మం పొడిబారడానికి, మొటిమలు రావడానికి చక్కెర ప్రధాన కారణంగా ఉంటుంది.

**వేయించిన ఆహారాలు..** చల్లని వాతావరణంలో పకోడీలు, సమోసాలు వంటి నూనెలో బాగా వేయించిన ఆహారాలు తినాలనిపిస్తుంది. ఇవి జీర్ణం కావడానికి చాలా ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఈ ఫుడ్స్ గ్యాస్, అజీర్తి, ఎసిడిటీని పెంచుతాయి. అంతేకాక, చర్మంపై నూనె ఉత్పత్తిని పెంచి, మొటిమలకు దారితీస్తాయి.

**చల్లని లేదా ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారాలు...** చలికాలంలో, మన శరీరం చల్లదనాన్ని తట్టుకోవడానికి ఎక్కువ వేడిని ఉత్పత్తి చేయాలి. ఈ సమయంలో ఫ్రిజ్‌లో పెట్టిన పానీయాలు, పెరుగు లేదా చల్లని సలాడ్లు వంటివి తినడం వల్ల జీర్ణ ప్రక్రియకు ఆటంకం కలుగుతుంది. చల్లని ఆహారాలు కడుపు ఉబ్బరాన్ని పెంచుతాయి.

**ప్రాసెస్ చేసిన ఆహారాలు...** ప్యాకేజ్ చేసిన చిప్స్, రెడీమేడ్ ఫుడ్స్ వంటి వాటిలో అధికంగా ప్రిజర్వేటివ్స్, సోడియం ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థపై భారం మోపి, పోషకాలను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి.


**కెఫిన్, ఆల్కహాల్...** చలికాలంలో వెచ్చగా ఉండటానికి కాఫీ ఎక్కువగా తాగడం, లేదా ఆల్కహాల్ తీసుకోవడం మామూలే. కానీ, అధిక కెఫిన్ డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. ఆల్కహాల్ కూడా శరీరంలో వేడిని తాత్కాలికంగా పెంచినా, జీర్ణ సమస్యలకు, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇది చర్మం పొడిబారడానికి కూడా దారితీస్తుంది. చలికాలంలో జీర్ణ శక్తిని పెంచే వేడి సూప్‌లు, తాజా కూరగాయలు, ఆకుకూరలు, మరియు తక్కువ నూనెతో వండిన ఆహారాలు తీసుకోవడం ఉత్తమం. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే, చలికాలపు వాతావరణాన్ని ఆస్వాదించండి.

## వైకాపా పాలన దెబ్బతో..

# ఏపీ బ్రాండ్ దెబ్బతింది

గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయింది..ఆదాయం తగ్గిపోయింది
ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం
గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడింది..కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించింది
పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు
ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం
వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం...
ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి
ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం..
సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం..
ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు
వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది
ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం...
ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం
ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు
మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు
వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం...
వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు
విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం
పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం : సీఎం చంద్రబాబు

**అమరావతి:** గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. "పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. వైకాపా



పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది" అని చంద్రబాబు దుయ్యబట్టారు. "ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ. 9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

# దివ్యాంగుల గృహాలకు అర్హుల జాబితా తయారు చేయాలి.



గాయత్రి వార్తలు
దివ్యాంగులకు గృహాలు మంజూరుకు అర్హుల జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల గృహాలపై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హుల జాబితా తయారు చేయాలని అందులో వారి ఆధార్ చిరునామా, జాబ్ కార్డు తదితర వివరాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైతే ఆధార్ చిరునామా మార్పు చేయాల్సి ఉంటుందని, అందుకు వారి సంసిద్ధతను తెలుసుకోవాలని సూచించారు. జిల్లాకు చెందిన వారిని పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.
జిల్లా ఉపాధి కల్పన అధికారి మరియు ఇన్ ఛార్జ్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గా భాయి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ 91 దరఖాస్తులు అందగా వాటిలో జిల్లాలో ఆధార్ కలిగిన వారు 72 మంది ఉన్నారని, 19 మంది ఇతర జిల్లాలకు చెందినవారు ఉన్నారని చెప్పారు. ఇవి కాకుండా మరో 12 దరఖాస్తులు అందాయన్నారు. అందిన మొత్తం దరఖాస్తుల వివరాలు పూర్తిగా పరిశీలించాల్సి ఉందని, ఈ నెల 11వ తేదీన సమావేశాన్ని నిర్వహించి పూర్తి స్థాయిలో పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ పిఎం గ్రామీణ క్రింద మంజూరు చేయుటకు జాబ్ కార్డు అవసరం ఉందని వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు పోలీసులతో సమీక్ష.

గాయత్రి వార్తలు
జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈనెల 13 వ తేదీన స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సంబంధించి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు .న్యాయాధికారులు న్యాయవాదులు, పోలీసులతో ఈ సమీక్ష నిర్వహించారు. సమీక్షకు అధ్యక్షత వహించిన గుంటూరు జిల్లా రెండవ అదనపు జిల్లా న్యాయ అధికారి వై నాగరాజా మాట్లాడుతూ సత్తెనపల్లి లో సివిల్ కేసులు సుమారు 200 రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి న్యాయవాదులు సహకరించాలన్నారు. ఈ మేరకు ఏమైనా సమస్య ఉన్నట్లయితే న్యాయాధికారులు సహకరిస్తారన్నారు. నగదుకు సంబంధించిన ఈపీలు పెద్ద సంఖ్యలో పరిష్కారానికి సహకరించవలసిందిగా కోరారు నగదు ఈపీలు పరిష్కారంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. క్రిమినల్ కేసులు కూడా పెద్ద సంఖ్యలో రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి ఫిర్యాదుదారులకు నిందితులకు తమ సూచనలు ఇచ్చి కౌన్సిలింగ్ నిర్వహించి సహకరించవలసిందిగా పోలీసు అధికారులను కోరారు. సమావేశంలో మూడవ అదనపు జిల్లా న్యాయ అధికారి సిహెచ్ వి ఎన్ శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జియావుద్దీన్, స్థానిక న్యాయాధికారులు వి.విజయ్ కుమార్ రెడ్డి, తౌషీద్ హుస్సేన్,పి.ప్రియ దర్శిని, జె.సృజన్ కుమార్ న్యాయవాద సంఘ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్,,, సబ్ డివిజన్లోని , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పలువురు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# నరసరావుపేట ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు.

గాయత్రి వార్తలు
డిపో కార్గోలో అనధికారకంగా తరలిస్తున్న 60 బాక్స్ ల పురుగు మందులు సంబంధిత శాఖ అధికారులు పట్టుకున్నారు. మిర్యాలగూడ నుండి ఆర్టీసీ కార్గోలో నరసరావుపేటకి




పురుగు మందులు వచ్చాయని సమాచారం అందుకున్నారు .నరసరావుపేట ఆర్టీసీ డిపో కార్గోలో ఉండగా అధికారులు పట్టుకున్నారు.
పురుగు మందులకు సంభందించి సరైన పత్రాలు ఉంటే వెనక్కి ఇచ్చేస్తామన్న అధికారులు తెలిపారు .ఇటీవల వినుకొండలో కూడా పురుగు మందులు అధికారులు సీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి.మాచర్ల నుండి వినుకొండకి వచ్చిన 20 బాక్సులు వ్యవసాయ శాఖ అధికారులు సీజ్ చేశారు . వినుకొండలో పురుగు మందుల అక్రమ రవాణాపై కేసు నమోదు చేశారు.పురుగు మందులు అక్రమ రవాణాకు కొందరు కార్గో సిబ్బంది సహాకరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# నరసరావుపేట ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు.

గాయత్రి వార్తలు




డిపో కార్గోలో అనధికారకంగా తరలిస్తున్న 60 బాక్స్ ల పురుగు మందులు సంబంధిత శాఖ అధికారులు పట్టుకున్నారు.మిర్యాలగూడ నుండి ఆర్టీసీ కార్గోలో నరసరావుపేటకి పురుగు మందులు వచ్చాయని సమాచారం అందుకున్నారు .నరసరావుపేట ఆర్టీసీ డిపో కార్గోలో ఉండగా అధికారులు పట్టుకున్నారు.పురుగు మందులకు సంభందించి సరైన పత్రాలు ఉంటే వెనక్కి ఇచ్చేస్తామన్న అధికారులు తెలిపారు .ఇటీవల వినుకొండలో కూడా పురుగు మందులు అధికారులు సీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి.మాచర్ల నుండి వినుకొండకి వచ్చిన 20 బాక్సులు వ్యవసాయ శాఖ అధికారులు సీజ్ చేశారు . వినుకొండలో పురుగు మందుల అక్రమ రవాణాపై కేసు నమోదు చేశారు.పురుగు మందులు అక్రమ రవాణాకు కొందరు కార్గో సిబ్బంది సహాకరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల సేవా కార్యక్రమాలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పట్టణం, రేణిగుంట మండలం, గురవరాజుపల్లి ఎస్టీ కాలనీలో మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 79వ జన్మదినాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి, పిల్లలకు స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన తలపా దామోదరం రెడ్డి, పేదల కోసం ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేసే కుటుంబం గాంధీ కుటుంబమని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, పేదల పక్షాన నిలబడే నిజమైన ప్రజా పార్టీ ఇదేనని అన్నారు.కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఏర్పేడు మండల నాయకులు గోపాలరావు, యువజన అధ్యక్షుడు నవీన్, అలాగే నాగరాజు, మహేష్, సాయి, సారధి, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల అవగాహన సదస్సు

గాయత్రి వార్తలు
విజయవాడ జోన్ వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అధికారిఎం విజయ్ సునీత డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఆంధ్ర ప్రదేశ్ సంబంధిత అధికారులు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు రైతు సంక్షేమం అభివృద్ధి నా లక్ష్యం అనే విధంగా జీవి వినుకొండ ఈపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధికి కోసమని ఎం సునీత కి కలిసి వినతి పత్రం అందజేసిన వినుకొండ ఈపూరు వ్యవసాయ కమిటీ చైర్మన్లు మీసాల మురళి యాదవ్ రాములు బాయ్ గోవింద నాయక్ పాల్గొన్నారు.




# నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి9.66 కోట్లు మంజూరు

గాయత్రి వార్తలు
గ్రామీణ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆరు ప్రధాన రోడ్ల అభివృద్ధికి 9.66 కోట్ల ఏపీ ఆర్ ఆర్ ఎస్ పి నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. త్వరలోనే ప్రారంభం కాబోతున్న అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు.



# 220 కిమీ స్కేటింగ్ చేసిన అంధ బాలుడు హర్షవర్ధన్‌కు ఎమ్మెల్యే బొజ్జల సన్మానం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్





ఏర్పేడు మండలానికి చెందిన 10 సంవత్సరాల అంధ బాలుడు హర్షవర్ధన్ సాధించిన అసాధారణ విజయాన్ని గుర్తించి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. నంగిలి నుంచి శ్రీకాళహస్తి వరకు 220 కిలోమీటర్లు స్కేటింగ్ చేస్తూ చేరుకున్న హర్షవర్ధన్ పట్టుదల, ధైర్యసాహసాలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. హర్షవర్ధన్‌కు ప్రోత్సాహకంగా ఎమ్మెల్యే బొజ్జల 20,000 రూపాయల నగదును అందజేశారు. ఇదే సందర్భంగా మాట్లాడుతూ, "ఇలాంటి ప్రతిభావంతుల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లతో హర్షవర్ధన్‌ను కల్పించి, సర్కార్ ద్వారా ప్రత్యేక ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీకాళహస్తి వాసిగా హర్షవర్ధన్ వంటి బాలుడి ప్రతిభపై గర్వంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. "మనసులో ధైర్యం, లక్ష్యంపై నిబద్ధత ఉంటే ఏ అడ్డంకీ అడ్డుకాదు అని హర్షవర్ధన్ నిరూపించాడు" అని బొజ్జల సుధీర్ రెడ్డి ప్రశంసించారు.

# కలెక్టర్ ను కలిసి ఎమ్మెల్యే కన్న

గాయత్రి వార్తలు



పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజవర్గ సమస్యలపై ఎమ్మెల్యే కన్నా వివరించారు., నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కన్నా కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వందరోజుల కార్యక్రమం... ఎమ్మెల్యే

గాయత్రి వార్తలు



ముస్సాపురం గ్రామంలో " ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు - 100 గ్రామాలు " కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించేందుకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ప్రజల సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమయ్యేలా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందన్న ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధనలక్ష్మి, ఎంపీడీవో శ్రీల ముస్సాపురం గ్రామ నాయకులుదాసరి రాంబాబు, దాసరి కోటేశ్వరరావు, దాసరి శ్రీను, దాసరి చిన్న కోటయ్య, గంట ప్రసాద్, గంట సత్యనారాయణ, పాటిబండ్ల బ్రహ్మం, మెరిగ సాంబయ్య, బత్తుల రమేష్, బత్తుల నారాయణ, బత్తుల మల్లేశ్వరరావు, అన్నవరపు రవి మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల అవగాహన సదస్సు

గాయత్రి వార్తలు
విజయవాడ జోన్ వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అధికారి ఎం విజయ్ సునీత డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఆంధ్ర ప్రదేశ్ సంబంధిత అధికారులు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు రైతు సంక్షేమం అభివృద్ధి నా లక్ష్యం అనే విధంగా జీవి వినుకొండ ఈపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధికి కోసమని ఎం సునీత కి కలిసి వినతి పత్రం అందజేసిన వినుకొండ ఈపూరు వ్యవసాయ కమిటీ చైర్మన్లు మీసాల మురళి యాదవ్ రాములు బాయ్ గోవింద నాయక్ పాల్గొన్నారు.



# డీఎస్సీ ఎంపికైతే మరోసారి టెట్ ఏంటి? తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల నిరసన

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు



తహాశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వీస్ ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం ఉద్రిక్తత మధ్య కొనసాగింది. డీఎస్సీ ద్వారా ఎంపికై ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు తిరిగి టెట్ పరీక్ష నిర్వహించాలని భావించడం అన్యాయమని, ఇది వేలాది మంది ఉపాధ్యాయుల భవిష్యత్తును సంకటంలోకి నెట్టే నిర్ణయమని యుటిఎఫ్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తాజా తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మందికి పైగా సర్వీస్ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని జిల్లా కోశాధికారి కే. మోహన్ బాబు పేర్కొన్నారు. ఎన్నేళ్లుగా సేవలందిస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను మరోసారి టెట్ రాయమని ఒత్తిడి చేయడం అవివేకమని ఆయన విమర్శించారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. తహాశీల్దార్ కార్యాలయం వద్ద “సర్వీస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి”, “టెట్ రద్దు చేయాలి” వంటి నినాదాలతో కార్యాచరణ సాగగా, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వై. విజయశ్రీ, హేమాంబరధరరావు, వెంకట కృష్ణయ్య, సూర్యప్రకాశ్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, శివకుమార్, దీపిక, మునయ్య, భక్తవత్సలం తదితరులు భారీగా పాల్గొన్నారు.

# బూత్ వారీగా పార్టీ బలహీనతలు గుర్తించి నివేదిక సమర్పించిన డైరెక్టర్ మిన్నల్ రవి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు రిపోర్టర్ : రంజిత్



తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజలలో పార్టీ ప్రభావాన్ని పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పిలుపునిచ్చారు. పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ ఇచ్చిన “సమాజమే దేవాలయం %–% ప్రజలే దేవుళ్లు” అనే నినాదాన్ని స్మరించుకుంటూ, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ప్రతి బూత్ మరింత శక్తివంతం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు మంగళవారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని నాగలాపురం మండలానికి పార్టీ పరిశీలకుడిగా వెళ్లిన మిన్నల్ రవి, బూత్ నంబర్లు 197, 199, 201, 203, 211, 229 ప్రాంతాల్లో టిడిపి స్థితిగతులను సమీక్షించారు. బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయి నాయకులతో పాటు కొంతమంది తటస్థులు, స్థానిక కార్యకర్తలను కలసి ప్రాధాన్యతగల సమాచారాన్ని సేకరించారు. ఈ పరిశీలనలో బయటపడిన లోపాలను సరిదిద్దేందుకు అవసరమైన సూచనలు, పార్టీ మరింత బలపడే దిశగా తీసుకోవాల్సిన చర్యలు తదితర వివరాలతో కూడిన నివేదికను ఇప్పటికే టిడిపి కేంద్ర కార్యాలయానికి సమర్పించినట్లు మిన్నల్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ నాయీబ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, నాగలాపురం మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శి పార్థీపన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి డి. కుమార్, యూనిట్ ఇన్‌ఛార్జి రుద్రయ్య, నాయకులు చాంద్ బాషా, మధు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లమేడు అటవిలో కోడిపందాలపై పోలీసుల దాడి పది మంది అరెస్ట్

తొట్టంబేడు, డిసెంబర్ 9 ౦ గాయత్రి వార్తలు రిపోర్టర్ : రంజిత్



మండల పరిధిలోని పిల్లమేడు అటవీ ప్రాంతంలో నడుస్తున్న కోడిపందాల స్థావరంపై మంగళవారం పోలీసులు దాడి చేశారు. అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో మొత్తం పది మందిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ తిమ్మయ్య వెల్లడించారు. దాడి సందర్భంగా ఒక కోడిపుంజు, రూ. 10,700 నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. స్థానికంగా ఎక్కువ మంది చేరే అవకాశం ఉన్నప్పటికీ ముందస్తు సమాచారం ఆధారంగా దాడి జరపడంతో కీలకంగా పాల్గొన్న వారిని పట్టుకోగలిగామని సీఐ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో తొట్టంబేడు పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి స్థావరాన్ని పూర్తిగా కూలదోసినట్లు సమాచారం. అక్రమ కోడిపందాలు ఏ రూపంలోనూ సహించబోదని, ఇలాంటి రీతిలో దాడులు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# సంప్రదాయం భక్తి వైభవం శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల సారె మహోత్సవం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 9 ౦ గాయత్రి వార్తలు రిపోర్టర్ : రంజిత్









దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తిలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే ఏడు గంగమ్మల జాతరలో భాగంగా, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరపున అమ్మవార్లకు సారె సమర్పణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సారె సమర్పణ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో, పాలక మండలి సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆలయ అలంకరణ మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సాంప్రదాయఛాయలతో ఊరేగింపుగా సారెను ఏడు గంగమ్మల ఆలయాలకు తీసుకెళ్లి సమర్పించారు. సారె సమర్పణ వేడుకను వీక్షించేందుకు వేలాది మంది భక్తులు, స్థానికులు, కార్యకర్తలు తరలివచ్చి జాతర వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. భక్తుల రద్దీతో శ్రీకాళహస్తి పట్టణం మొత్తం జాతర సందడితో కళకళలాడింది. భక్తి, భద్రత, సంప్రదాయ పరిరక్షణపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఈ వేడుక ద్వారా మరోసారి స్పష్టమయ్యాయని నేతలు పేర్కొన్నారు. అమ్మవారి కటాక్షం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరికీ లభించాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు కోరుకున్నారు.

# “పేద విద్యార్థుల భవిష్యత్తు దోపిడీ చేయొద్దు” ప్రెస్ మీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేసిన బియ్యపు మధుసూదన్ రెడ్డి



శ్రీకాళహస్తి, డిసెంబర్ 9, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా “కోటి సంతకాల ప్రజా ఉద్యమం” ఘనంగా కొనసాగుతోంది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఈ ఉద్యమాన్ని మీడియాకు వివరించడానికి మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన తెలిపారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన సంతకాల మొత్తం 66,000 పైచిలుకు, ప్రజల స్వచ్ఛంద సహకారంతో సేకరించబడినట్లు. సంతకాల పత్రాలను పార్టీ శ్రేణుల సమక్షంలో జిల్లా కార్యాలయానికి రేపు పంపనున్నారు. మధ్యంతరంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పేద విద్యార్థులు మెడికల్ విద్యను చదవడానికి సమాన అవకాశాలు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హైలైట్ చేశారు. “రష్యా, చైనా వెళ్లే విద్యార్థులకు భద్రతా గ్యారంటీలు ఉంటాయా? మన రాష్ట్రంలోని పేద విద్యార్థులు ఎందుకు పరిమితం?” అంటూ ఆయన ప్రశ్నించారు.

అమరావతి లో ఇప్పటికే రెండు వేల కోట్లు వర్ష నీటిని తొలగించడానికి ఖర్చు చేసినట్లు, 5,000 కోట్లు ఖర్చు చేసినా పేద విద్యార్థుల జీవితాలు రక్షించలేవా? అని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు కూడా మెడికల్ విద్యను చదవగలిగేలా, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చిందని వివరించారు. దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కూడా మాట్లాడుతూ, 17 మెడికల్ కాలేజీల పూర్తి చేయడానికి కేవలం 6,000 కోట్లు అవసరమని, ప్రైవేటీకరణ పేద విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే చర్య అని అన్నారు. ప్రెస్ మీట్‌లో వయ్యాల కృష్ణారెడ్డి, షేక్ సిరాజ్ భాష, కొగిలి లి సుబ్రమణ్యం, ఉత్తరాజీ శరవణ కుమార్, కంటా ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, పఠాన్ ఫరీద్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, సాగిరాబి, పసల సుమతమ్మ, కొల్లూరు హరి నాయుడు, పులి రామచంద్ర, ఎల్ఐసి చంద్ర, పసల కృష్ణయ్య, మునికృష్ణారెడ్డి, జూమ్లేష్, మొదుముడి రవి, బాబు, అస్లాం, నారాయణ, చంగల్ రాయులు, అంకయ్య, జీవీకే రెడ్డి, షరీఫ్, ఫిరోజ్, సాదిక్, మహాదేవ్, సాయి, యుగంధర్, దినేష్, వాసు, సురేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా వై.యస్. భారతమ్మ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:రిపోర్టర్ – మునిరత్నం

- నిరుపేదలకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు పంపిణీ
- ఆటో కార్మికులకు యూనిఫాంలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్న వైసీపీ శ్రేణులు



ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైకాపాశ్రేణులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రోడ్డు పక్కన నివసిస్తున్న నిరుపేదలకు దుప్పట్లు మరియు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. అలాగే ఆటో కార్మికులకు యూనిఫాములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, షేక్ సిరాజ్ భాష,కోగిలి సుబ్రమణ్యం, ఉత్తరాజీ శరవణ కుమార్, కుమార్,శ్రీవారి సురేష్,పఠాన్ ఫరీద్, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్, సాగిరాబి, పసల సుమతమ్మ,కొల్లూరు హరి నాయుడు, మునికృష్ణారెడ్డి, నాగరాజ్,పూడి రవికుమార్,జూమ్లేష, మొదుముడి రవి,బాబు,అస్లాం, పెరుమాళ్ చౌదరి,నారాయణ, బాలిశెట్టి శేఖర్, జీవీకే రెడ్డి, షరీఫ్,ఫిరోజ్,సాదిక్, మహాదేవ, సాయి ,యుగంధర్, దినేష్,వాసు,సురేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద‘కర’మైనా.. అరి‘కట్ట’లేరా?!



నేనండీ... మీ విజయవాడ– అవనిగడ్డ కరకట్ట దారిని.. దయచేసి నా విన్నపం ఆలకించరూ.. విజయవాడ నుంచి అవనిగడ్డ వెళ్లాలంటే నేనే దగ్గర దారినండి. ఏళ్లుగా గుంతలు పడి.. ఎక్కడికక్కడ కుంగినా.. నాకు మరమ్మతులైనా చేయలేదు. నాపై బస్సులు మినహా పెద్ద వాహనాలకు అనుమతిలేదు. గత వైకాపా జమానా నుంచి భారీ ఇసుక టిప్పర్లు తిప్పేస్తున్నారు. ఆ బరువు మోయడం నా వల్ల కాదని తెలిసినా పట్టించుకోవట్లేదు. జనం నన్ను నిందించకుండా కూటమి ప్రభుత్వంలో అయినా బాగు చేస్తారేమోనని ఆశపడితే.. కొందరు పాలకులు, అధికారులు నాటి దందానే సాగిస్తూ వేదన మిగులుస్తున్నారు.

## చితికిపోతున్నా చిన్నచూపేల?

యనమలకుదురు నుంచి పులిగడ్డ వరకు 90 శాతం దెబ్బతిన్నా. చాలా చోట్ల భారీ గుంతలు పడగా.. ఇంకొన్నిచోట్ల ఎక్కడికక్కడ కుంగి ఎగుడుదిగుడుగా మారాను. 20 టన్నుల టిప్పర్లు... 40–50 టన్నుల ఇసుకతో 50 కి.మీ. వేగంతో దూసుకెళ్తున్నాయి. అంతటా ఇసుక జారి ప్రమాదకరంగా ఉంది. ద్విచక్ర వాహనదారులు నిత్యం అదుపు తప్పి గాయాలపాలై నన్ను తిడుతున్నారు.

## చక్కదిద్దింది... బాబేనండి

యనమలకుదురు– నుంచి పులిగడ్డ వరకు 60 కి.మీ. కరకట్ట రోడ్డు నేను. 1998 కృష్ణా వరదలకు బాగా బలహీనపడగా అప్పటి సీఎం చంద్రబాబు రూ. 15 కోట్లతో నన్ను బాగు చేసి.. రూ. 10 కోట్లతో 2002లో తారురోడ్డుగా మార్పించారు.
2009లో వరదలు రాగా రూ. 138 కోట్లతో రెండు వరుసల దారేశారు.
2017 నుంచి బస్సులను అనుమతించారు.
అడుగడుగునా గాయాలే..!
రామలింగేశ్వరుడి సన్నిధి నుంచి పెదపులిపాక, చోడవరం, మద్దూరు, రొయ్యూరు, వల్లూరుపాలెం, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు, అప్పారావుపేట, లంకపల్లి, శ్రీకాకుళం, వెలువోలు, నడకుదురు, కొత్తపాలెంలో విపరీతంగా దెబ్బతిన్నా.
నేను పూర్తిగా దెబ్బతింటే కట్ట కింద గ్రామాలన్నీ కొట్టుకుపోతాయి. అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాలకు విజయవాడ నుంచి బందరు మీదుగా 120 కి.మీలు తిరిగి రావాల్సిందే.

## ప్రాణాలు పోతున్నాయ్..!

ఇటీవల అవనిగడ్డ నుంచి విజయవాడ వెళ్తున్న బస్సు తోట్లవలూరు వద్ద గుంతల ధాటికి పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సులో 37 మంది ఉన్నారు. డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ముప్పు తప్పింది.
పాపవినాశనం వద్ద గుంతల తీవ్రతకు లారీ బోల్తా పడి డ్రైవర్ బలయ్యాడు.
కొత్త లేయర్ నిర్మాణానికి రూ. 139 కోట్ల అంచనాతో సర్కారుకు ప్రతిపాదనలు పంపామనీ.. ఇసుక టిప్పర్లు తిరగకుండా చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ ఈఈ రవికిరణ్ చెబుతున్నారు.. ఇవి నెరవేరతాయని కాసింత ఆశతో ఉన్నా.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.